క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఆర్డీఓ



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న మధు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం ఆర్డీఓగా బదిలీపై వచ్చిన మధు గురువారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను కలిసి మొక్కను అందజేశారు.

పీజీటీ విభాగంలో 11వ ర్యాంకు



గోసుల సౌజన్య

జూలూరుపాడు: తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్- రిక్రూట్‌మెంట్ బోర్డు(టీఆర్‌ఈఐ-ఆర్‌బీ) పీజీటీ (తెలుగు) విభాగంలో జూలూరుపాడుకు చెందిన గోసుల సౌజన్య రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా పలువురు గురువారం సౌజన్యను అభినందించారు.

లక్ష్మీదేవిపల్లి ఎస్‌హెచ్‌ఓగా రమణారెడ్డి బాధ్యతలు



రమణారెడ్డి

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా రమణారెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను కలిసి అభినందించారు.

వైద్యశిబిరం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం తొమ్మిదో వార్డులోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, సహాయకురాలు జ్యోతి పాల్గొన్నారు.

ఇంటికో ఉద్యోగమివ్వాలి

టేకులపల్లి: కేటీపీ 1, 2 నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం, భూమికి నష్టపరిహారం, భూమికి బదులు భూమి ఇవ్వాలని తెలంగాణ భూనిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కేటీపీ 1, 2 నిర్వాసితులతో కలిసి కేటీపీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం కోసం త్యాగం చేసిన రైతులను పట్టించుకోవాలని, భూములు కోల్పోయిన గిరిజనులకు గిరిజనేతర పేదలకు నష్టపరిహారం, పునరావాసం ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. కిష్టారం నిర్వాసితులకు పెండింగ్లో ఉన్న భూమి నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం నర్సింహారావు, కదుదుల వీరన్న, పూనెం స్వామి, కుంజ రమేష్, రామస్వామి, చంద్రశేఖర్, సంపత్ కుమార్, దొడ్డ కోటేశ్వరరావు, రవికుమార్, సర్వారెడ్డి, జోగ దశరథ్, ఎర్రయ్య, సావిత్రి, రవికుమారి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

పాల్వంచరూరల్: మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య కార్మికులను పంచాయతీ కార్యాలయల గురువారం ఘనంగా సత్కరించారు. జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను ఎంపీడీఓ కె.విజయభాస్కర్‌రెడ్డి సత్కరించారు. ఎంపీఓ బి.నారాయణ, ఏపీఓ రంగా, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందు: సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిశీలించాలని సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు ఏజీ శివప్రసాద్‌ను ఏరియా సర్వే అధికారులు, సర్వేయర్లు కోరారు. గురువారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎం.చిన్నయ్య, బాలాజీ నాయుడు, సర్వే అధికారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ ప్రతిష్ఠాపన వాయిదా వేయాలి

పాల్వంచరూరల్: మండల పరిధి కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య గల పెద్దమ్మ గుడి సముదాయంలో నిర్మించిన శివాలయ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరుతూ కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల ప్రజలు పెద్దమ్మగుడి ఈఓ ఎస్.రజనీకుమారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిష్ఠాపన మహోత్సవం 25 నుంచి 29వ వరకు నిర్ణయించారని, 21 నుంచి 25 వరకు మేడారం జాతర ఉన్నందున వేరే తేదీలో ప్రతిష్ఠ చేస్తే భక్తులకు సౌకర్యంగా ఉండి అధికసంఖ్యలో పాల్గొంటారన్నారు.

ట్రాఫికర్..

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌జామ్‌తో ప్రజల ఇక్కట్లు

- పెద్ద బజార్, చిన్నబజార్‌లో బారులుదీరుతున్న వాహనాలు
- జాతరల సీజన్ కావడంతో మరింత రద్దీ
- ట్రాఫిక్ ఇబ్బందులను పట్టించుకోని అధికారులు



కొత్తగూడెం చిన్నబజార్‌లో వాహనాల రద్దీ

నవభారత్: సరుకులు కొనుగోలు చేసేందుకు, వ్యాపారులకు సరుకులు అందించేందుకు వస్తున్న వాహనాలతో రద్దీ రోజురోజుకు పెరిగిపోతుండటంతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. మేడారం జాతర సమయం కావడంతో మరింతగా రద్దీగా ఈ మార్గంలో ఒక వాహనం ముందు నుంచి మరొక వాహనాలు గంటల తరబడినా కదలలేని పరిస్థితి నెలకొంది. జాతర కావడంతో పండుగ సామాన్లు, బంగారం (బెల్లం) వంటి అమ్మకాల జోరు ఉంటుంది. ఇందుకోసం జిల్లాకేంద్రంలోనిదే పెద్దబజార్, చిన్నబజార్‌లలో కొనుగోలుకు వందలాది మంది రాకపోకలను సాగిస్తుంటారు. దీంతో ట్రాఫిక్‌తో ప్రజలకు పరేషాన్ తప్పడంలేదు. ఈ బజార్లలో నిత్యం ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇటు రావాలంటేనే బెంబేలేత్తుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.

హోల్‌సేల్ షాపులకు అడ్డా..

కొత్తగూడెంలోని పెద్దబజార్, చిన్నబజార్‌లలో ఎక్కువగా హోల్, రిటైల్ షాపులు ఉంటాయి. దీంతో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వారు ఇక్కడకు వస్తుంటారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం గుండా వచ్చి వెళ్తుంటాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ద్విచక్ర, ఆటో, లారీల వంటివి వందలాది చిన్నపాటి, భారీ వాహనాలు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటాయి. ఆయా షాపులకు చెందిన సరుకులను ట్రాన్స్‌పోర్ట్ లోడ్‌లను అన్‌లోడ్ చేసి, ఇక్కడి లోడ్‌ను ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్తుంటారు. ఈ మార్కెట్‌లలో రోడ్డు మార్గం చిన్నదిగా ఉండటం వన్ వే మార్గం గుండా రావడం పోవడం వంటివి చేయడం ట్రాఫిక్ మరింతగా పెరిగిపోతోంది. వ్యాపార సముదాయాలు ఉండటం మూలంగానే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల వాహనాదారులు, ప్రజలు వాపోతున్నారు. కొత్తగూడెం అంతా ట్రాఫిక్ విషయంలో నిక్కచ్చిగా ఉండే అధికారులు పెద్దబజార్, చిన్నబజార్లలో నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. పగలు, రాత్రిళ్ల సమయంలో ఈ మార్గంలో దాదాపు రోడ్డుపై గంటల తరబడి వాహనాలు ఎక్కడికి అక్కడే ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదని ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు రూ.కోట్ల వ్యాపారం సాగే ఈ మార్కెట్‌లలో ఎందుకు ట్రాఫిక్ నియంత్రణపై అధికారులు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది.



ఇబ్బంది పడుతూ వెళ్తున్న వాహనదారులు

అధికారులు పట్టించుకోవడం లేదు..



పెద్దబజార్, చిన్నబజార్లలో ఎప్పుడూ ట్రాఫిక్ సమస్య ఉంటుంది. సరుకులు తీసుకునేందుకు వస్తే గంటల తరబడి ఆగాల్సిందే. ఇక్కడి సమస్యపై ట్రాఫిక్ పోలీసులు,, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇకనైనా అధికారులు ట్రాఫిక్ నియంత్రపై దృష్టి సారించి మాకు ఇబ్బందుల నుండి విముక్తి కలిగించాలి.

– కొప్పుల రమేష్, కొత్తగూడెం

ఈ మార్గంలో ఎప్పుడూ ఇబ్బందే..



మా ఇల్లు ప్రగతినగర్ ఏరియాలో ఉంటుంది. సరుకుల కోసం పెద్దబజార్ వచ్చాం. గణేష్ టెంపుల్ ఏరియా నుండి పెద్ద బజార్ వచ్చేందుకు ట్రాఫిక్ వల్ల ద్విచక్ర వాహనంపై గంటకు పైగా సమయం పట్టింది. ఆతర్వాత గంటకు కానీ సరుకులతో ఇంటికి చేరలేకపోయాం. అధికారుల స్పందించి ట్రాఫిక్‌ను నియంత్రించాలి.

– దొడ్డి హైమావతి, గృహిణి, కొత్తగూడెం

గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

ఇల్లెందు: వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ మూడోసారి అధికారం చేపట్టమే లక్ష్యంగా పార్టీని గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాలని బీజేపీ అనుబంధ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం పార్టీ ఇల్లెందులోని కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ ప్రవాస్ యోజనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికల్లోనూ బీజేపీని అధికారంలోకి తీసుకుని రావాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. నేడు ఢిల్లీలో రైతుల ముసుగులో ఖలిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు చేస్తున్న ఆందోళన బూటకమన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త ఈ మూడు నెలల కాలం కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, నాళ్ల సోమసుందర్, సీహెచ్ శ్రీనివాస్, మావునూరి మాదవ్, ఈసాల వెంకటేశ్వర్లు, రాంచందర్ నాయక్, భూక్యా శ్రీనివాస్, రామారావు, బాలాజీ, యశ్వంత్ ఠాగూర్, నాగరాజు, భట్టు రమేష్, రేవళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ధన్‌సింగ్

ఇల్లెందురూరల్: నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ సూచించారు. మండలంలోని సుదిమళ్ల, పూబెల్లి, బొజ్జాయిగూడెం పంచాయతీలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతూ వస్తోందని, మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చిరంజీవి, కార్యదర్శులు అజహర్, నాగమణి, రజియాభేగం తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యవంతంగా ఏర్పాట్లు..

సమ్మక్క, సారలమ్మ జాతరకు తరలివచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు ఉండాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ సూచించారు. ఇల్లెందు మండలంలోని బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలను గురువారం ఆయన సందర్శించి పూజ చేశారు. జాతర సందర్భంగా ప్రాంగణంలో సదుపాయాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చిరంజీవి, కార్యదర్శి రజియాభేగం పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులతో పోటీతత్వం



ప్రశ్నాపత్రాలు విడుదల చేస్తున్న చైర్మన్ డీవీ, తదితరులు

ఇల్లెందు: విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించే విధంగా ఉండేందుకే టాలెంట్ టెస్టులు ఉపయోగపడుతాయని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఇల్లెందు మార్కెట్‌యార్డులో విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించగా ఆయన ప్రశ్నాపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులను దృఢంగా తయారు చేయాలని, చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్‌గౌడ్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్ అర్వపల్లి రాధాకృష్ణ, మాంటిసోరి, కాకతీయ, సరస్వతీ, మాస్టర్ మైండ్, జవహార్ స్కూల్, ప్రదర్శిని స్కూల్ ఉపాధ్యాయ బృందం అజయ్, కిరణ్, ఉష, నయిమ్, ప్రవీణ్, విద్యార్థి సంఘ నాయకులు సాయి, అపర్ణ దేవీ, చౌరష్ పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి



ఇల్లెందు: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



సింగరేణి(కొత్తగూడెం): సమావేశంలో మాట్లాడుతున్న అఖిల పక్షం నాయకులు

ఇల్లెందు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు, బీజేపీయేతర పార్టీలు నేడు(శుక్రవారం) తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిలపక్షం కోరింది. ఈ మేరకు గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు టి.నాగేశ్వరరావు, ఈసం నర్సింహారావు, ఎస్‌ఏ నబీ, బంధం నాగయ్య, మోకాళ్ల రమేష్, బుర్ర వెంకన్న, దొడ్డా డానియేల్, సారంగపాణీ, ఎండీ రాసుద్దీన్, తాళ్లూరి కృష్ణ, వడ్ల శ్రీనివాస్, కాంపాటి పృథ్వీ, సుధాకర్, సుదర్శన్‌కోరీ, ఆలేటి కిరణ్, మోహన్‌రావు, పాయం వెంకన్న, రాసాల లింగయ్య, మండల వెంకన్న, వలీ పాల్గొన్నారు. సమ్మెను విజయవంతం చేయాలని మాస్‌లైన్ అనుబంధ ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ షావలీ వివిధ సంఘాల సమావేశంలో కోరారు. సమ్మెలో కార్మికులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌ఏ నబీ కోరారు. ఇల్లెందు యాకయ్య నగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు మోహన్‌రావు, రాందాస్, వైకుంఠం, ఖైరూన్, అఫ్జల్, సుజాత, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కలిసి పోరాడుదాం..

సింగరేణి(కొత్తగూడెం): కలిసి పోరాడుదాం-కార్మికుల హక్కులను కాపాడుదామని, శుక్రవారం జరిగే సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు కలిసిరావాలని అఖిల పక్షం నాయకులు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కుపాదం మోపిన మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, పదేళ్ల నుంచి కేంద్రంలో పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందన్నారు. దేశంలోని నిరుపేద వర్గానికి సరైన పౌష్టికాహారం అందక అనేకరోగాల బారిన పడుతున్నారన్నారు. అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎంపీడీఓలు

పాల్వంచరూరల్: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓలు గురువారం పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. మండల పరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువై ఉన్న శ్రీకనకదుర్గ(పెద్దమ్మతల్లి) అమ్మవారిని పాల్వంచ ఎంపీడీఓ కె.విజయభాస్కర్ రెడ్డి, బూర్గంపాడు ఎంపీడీఓ కె.జములారెడ్డిలు దర్శించుకున్నారు. ఈఓ ఎస్.రజనీకుమారి శేషావస్త్ర ప్రసాదాలను అందజేశారు.



ప్రసాదం అందజేస్తున్న ఈఓ రజనీకుమారి

'కొన్ని సంఘాల ఉనికి కోసమే సమ్మె'

సింగరేణి(కొత్తగూడెం): కొన్ని సంఘాలు నేడు చేపట్టిన సమ్మెలో సింగరేణికి చెందిన ప్రధాన డిమాండ్లు ఏమి లేవని, కేవలం వారి ఉనికి చాటుకునేందుకు ఈ సమ్మె పిలుపని బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్‌కుమార్ అన్నారు. గురువారం ఏరియాలోని ఆర్‌సీహెచ్‌పీలో కొత్తగూడెం ఏరియా బీఎంఎస్ ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ సమ్మెలో పాల్గొంటే కార్మికులు వేతనాలను నష్టపోవటం తప్పా ఎవరికీ లాభం లేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో సింగరేణి కొంత వెనకబడి ఉందన్నారు. లక్ష్యాసాధనకు ప్రతీరోజు సాధించే ఉత్పత్తి కూడ ఎంతో తొడ్పటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం చందర్, వీఎస్ మూర్తి, కుమార స్వామి, కే.శ్రీనివాస్, నర్సింగరావు, రాజమోగిలి, ఉమామహేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



విజేత జట్టుకు నగదు, షీల్డ్ అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జూలూరుపాడులో నిర్వహించిన జూలూరుపాడు, చంద్రుగొండ, ఏన్కూరు మూడు మండలాల స్థాయి క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. మూడు మండలాల స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.15,116 అరుణ్ ట్రేడర్స్ వెంగన్నపాలెం జట్టు సాధించగా, రెండో బహుమతి రూ 10,116 చంద్ర రామయ్య మెమోరియల్ జట్టు, మూడో బహుమతి రూ.8,116 మణికంఠ మాలిక్ టెంట్ హౌస్ జట్టు, నాల్గో బహుమతి రూ.5,116 సాయిరాంతండా జట్టుకు దక్కింది. విజేతలకు సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే నాగుల్‌మీరాలు బహుమతులు అందజేశారు. నాయకులు చింతా స్వరాజ్‌రావు, లకావత్ గిరిబాబు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్కే. చాంద్‌పాషా, సతీష్, అవినాష్, దినేష్, వంశీ, నవీన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

గద్దెలపైకి చేరిన వనదేవతలు

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురంలో సమ్మక్క - సారలమ్మ గురువారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా చిలకలగుట్ట వద్ద కొలువైన సమ్మక్కను ప్రధాన పూజారి కత్రం నరసింహారావు ఆధ్వర్యాన గద్దెలపైకి చేర్చి పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కాగా, మూడో రోజైన శుక్రవారం వనదేవతలను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. కాగా, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై జీవన్ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



బంగారంతో భక్తులు



సమ్మక్క తల్లిని ప్రతిష్ఠిస్తున్న పూజారులు



షాపుల వద్ద విద్యార్థుల సందడి

సన్మార్గంలో నడిపిన సంత్ సేవాలాల్



కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



టేకులపల్లి: సేవాఘడ్ సేవాలాల్ ఆలయంలో భోగబండారో కార్యక్రమం

పాల్వంచ: ప్రజలను సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని కేటీపీఎస్ 5, 6, 7 దశల సీఈలు ఎం.ప్రభాకర్ రావు, పి.వెంకటేశ్వరరావు, జెన్‌కో ట్రెనింగ్ సెంటర్ సీఈ శ్రీనివాస బాబు అన్నారు. గురువారం స్థానిక ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు ఆంగోతు రాందాస్, ఎం.నాగేశ్వరరావు, నూనావత్ కేశులాల్, మాలోతు రమేశ్, భద్రు, ప్రవీణ్, బన్సీలాల్, దుర్గా ప్రసాద్, శ్రీను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. కరకవాగులోని జగదాంబ దేవి ఆలయంలో సేవాలాల్‌కు నివాళులర్పించారు. భద్రకాళి పూజారుల సంఘం అధ్యక్షుడు బాలాజీ నాయక్, జిల్లా అధ్యక్షులు అచ్చా నాయక్, గుగులోత్ కిషోర్, గడిదేశి వెంకటేశ్వర్లు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. బంజరా భవన్ నందు నివాళులర్పించిన వారిలో చందు నాయక్, బాలు నాయక్, కొర్రా రాములు, గన్యా నాయక్, ఈశ్వర్ నాయక్, మంగీలాల్, బాలునాయక్, సత్రం, కుశనాయక్ ు పాల్గొన్నారు. జగ్గుతండా నందు జయంతి వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివారావు, మాలోతు కోటి నాయక్, గుగులోతు బాలు నాయక్, మాలోతు కిరణ్‌కుమార్, సురేందర్, భూపతి, వీరప్రసాద్, భిక్షు, రమేశ్, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురం శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, బంజారా గిరిజన పెద్దలు, సాధువులు సేవాలాల్ మహరాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, సీఐ ఇంద్రసేనా రెడ్డిలు ప్రారంభించారు. ఎస్సై జీవన్ రాజు, పశువైద్యాధికారి బద్దూలాల్, ఎంపీఓ తులసిరామ్, గిర్దావర్ తిరుపతిరావు, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాళోత్ మంగీలాల్ నాయక్, లేళ్ల గోపాల్‌రెడ్డి, వాంకుడోత్ కిషన్ నాయక్, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, నర్వనేని పుల్లారావు, విఘ్నేష్, నాయకులు పాల్గొన్నారు.

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోనూ, చిట్టి రామవరంలోనూ, లక్ష్మీదేవిపల్లి, విద్యానగర్‌లతో పాటు పలు తండాల్లో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మర్కడ్ పూలమాల వేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. రావిలాల రామారావు, కాసాని రమేష్, పిట్టల రామారావు, బానోతు రమేష్ నాయక్, ప్రసాద్, లావుడ్యా రమేష్ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. చిట్టిరామవరంలో కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, గోబ్రియానాయక్, బోడకృష్ణ, గుగులోతు కృష్ణ, బానోతు శ్రీనివాస్, చందర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మండలంలోని మిట్టపల్లిలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. బాదావత్ గణపతిరావు, గుగులోత్ వెంకన్న, గుగులోత్ నాగార్జున్, మన్‌సింగ్, లింగా, బాదావత్ లక్ష్మా పాల్గొన్నారు.

టేకులపల్లి: గోలియాతండాలోని సేవాలాల్ ఆలయంలో ఇస్లావత్ నామానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా భోగ్‌బండారో, సద్భావన్ సభ నిర్వహించారు. ఏటీడీవో రూపాదేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సేవాఘడ్ సేవాలాల్ ఆలయంలో భూక్య గన్నా నాయక్ ఆధ్వర్యంలో, టేకులపల్లి సెంటర్‌లో భూక్య లాలు నాయక్ ఆధ్వర్యంలో, మద్రాస్‌తండాలో బీఎస్పీ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాదావత్ ప్రతాప్ ఆధ్వర్యంలో, కొత్తతండా(పి)లో భూక్య సాయి ఆధ్వర్యంలో శోభాయాత్ర, భోగ్ బండారో, సదర్భావన సభ, అన్నదానం నిర్వహించారు. సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



పాల్వంచ: ఎస్టీ అసోసియేషన్ హాల్‌లో కేక్ కట్ చేస్తున్న సీఈలు



ఇల్లెందురూరల్: సేవాలాల్‌తండాలో పూజలు..



జూలూరుపాడు: పూజలు చేస్తున్న గిరిజన సాధువులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148
భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476
ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎన్. శేషయ్య - 99121 99148